ప్రజాశక్తి
బుధవారం 3 మే 2023 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

కోఆర్డినేటర్‌గా ఉండలేను..!

- సిఎం జగన్‌కు స్పష్టం చేసిన 'బాలినేని'
- తదుపరి బాధ్యతలపై ముఖ్యమంత్రిదే నిర్ణయం
- సిఎంతో భేటీ అనంతరం తిరిగి హైదరాబాద్‌కు..

పేదలకు 255 ఎకరాలు ఇస్తాం..

- అసైన్డ్‌మెంట్ కమిటీ అధికారిక ఆమోదం
- జిల్లా సమగ్రాభివద్ధికి సమిష్టి కృషి
- ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనేలా సిఎం దృష్టికి తీసుకెళ్తాం..
- డిఆర్‌సిలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొట్టు సత్య నారాయణ వెల్లడి

మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ

హాజరైన ఎమ్మెల్సీ లక్ష్మణరావు, ఎమ్మెల్యే బలరాం..తదితర ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలో నిరుపేద ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఓసిలకు 255 ఎకరాల భూమిని పంపిణీ చేయడానికి అసైన్డ్‌మెంట్ కమిటీ అధికారికంగా ఆమోదించిందని ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. జిల్లా అభివద్ధి సమీక్షా మండలి సమావేశం స్థానిక స్పందన సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతుధరకు 40 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసే అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దష్టికి తీసుకువెళతామని చెప్పారు. ఎస్‌సిలలో 367 మంది, ఎస్‌టిలలో 90 మంది, బిసిలలో 15 మంది, ఓసిలలో 27 మందికి అసైన్డ్‌మెంట్ భూములను అందజేయనున్నామని తెలిపారు. ధాన్యానికి ఇతర రాష్ట్రాల కంటే ఏ.పిలోనే మంచి ధర లభిస్తుందని చెప్పారు. లక్ష్యం మేరకు బాపట్ల జిల్లాలో ధాన్యం సేకరణ పూర్తయిందన్నారు. మరో 20 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయాలని శాసనసభ్యులు కోరడంతో ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం జిల్లాస్థాయిలో ప్రత్యేక కమిటీ నియమించాలన్నారు. జిల్లాలో పండిన పసుపు పంటను కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రబీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

తాగు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఉపముఖ్య మంత్రి సత్యనారాయణ ఆదేశించారు. ప్రజారోగ్యం పై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని వివరించారు.

గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్య పరిష్కరించాలని, వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ట్యాంకర్ల ద్వారా నీటి రవాణాకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున చెప్పారు. వేమూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మంత్రి దష్టికి తెచ్చారు. ఆర్అండ్‌బి రహదారుల నిర్మాణానికి ఎస్.సి, ఎస్.టి ఉపప్రణాళిక నిధులు మంజూరు ▶ 2లో

మాట్లాడుతున్న ఐజి జి.పాలరాజు

ప్రతి ఫిర్యాదుకూ రశీదు ఇవ్వాలి

- ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి
- పెండింగ్ కేసులను హేతుబద్ధంగా విశ్లేషించి తగ్గించాలి
- నేరసమీక్షలో గుంటూరు రేంజ్ ఐజి జి.పాలరాజు

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

'పోలీసుస్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలి. ప్రతి ఫిర్యాదుకూ రిసెప్షన్‌లో రశీదు ఇవ్వాలి. నిరక్ష్యరాసులకు కంప్లైంట్ రాయుటలో సహకరించాలి.. ఫిర్యాదులపై వెంటనే కేసు నమోదు చేసి.. కోర్టులో నిందితులకు జైలు ▶ 5లో

1998 డీఎస్సీ అభ్యర్థులకు

న్యాయం చేయండి

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామ్ డిమాండ్
- ఒంగోలులో '98' అభ్యర్థుల ధర్నా

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న 1998 డీఎస్సీ అభ్యర్థులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో 1998 డిఎస్‌సి అభ్యర్థులకు ముఖ్యమంత్రి న్యాయం చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ డిమాండ్ చేశారు. 1998 డిఎస్‌సి అభ్యర్థులను ఉద్యోగాలను నియమించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ 25 ఏళ్ల కల నెరవేరబోతుందని కలలుగన్న 1998 డిఎస్‌సి అభ్యర్థులకు అది కలగానే మిగిలిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ నెరవేరబోతుందని 98 క్వాలిఫైడ్స్ ఎన్నో కలలు గన్నారన్నారు. దేశ చరిత్రలోనే సుదీర్ఘమైన పోరాటం మాదిరిగా 25 ఏళ్లుగా పోరాడుతూనే ఉన్నారన్నారు. వారి కల నెరవేరబోతుందనే సమయానికి అధికారుల తప్పిదాలతో క్వాలిఫై అయినా రాజ్యాంగం కల్పించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ తుంగలో తొక్కి ఉద్యోగాలు కేటాయించటం సరైన పద్ధతి కాదన్నారు. సామాజిక న్యాయం అందించటమంటే క్వాలిఫైడ్ అయిన అభ్యర్థులందరికీ ఉద్యోగాలు ఇచ్చి రూల్ ఆఫ్ రిజర్వేషన్లు కచ్చితంగా పాటించాలని డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లాలో ఇచ్చిన 165 పోస్టుల్లో ఒక్క ఒక ఎస్‌సి, మరొక బిసికి ఇచ్చి చేతులు దులుపుకోవటం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైన అంశమని తెలిపారు. 1998 డిఎస్సీ అభ్యర్థుల ప్రకాశం జిల్లా కన్వీనర్ వైఎస్ గోవిందరావు మాట్లాడుతూ 1998 డిఎస్‌సి అభ్యర్థులకు 5887 మందికి పోస్టులు ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి స్వయాన అసెంబ్లీలో ప్రకటించారని, 4534 ఉద్యోగాలకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. అధికారులు మరో తంతుకు తెరలేపారని వారు వాపోయారు. శ్రీకాకుళంలో సర్టిఫికెట్ వెరిఫై చేసుకున్న అభ్యర్థులు ఉండగా 352 పోస్టులు, విజయనగరం 489 పోస్టులు, విశాఖపట్నం 354 మందికి 354 పోస్టులు, చిత్తూరు 572 మందికి 572 పోస్టులు, అనంతపురంలో 536 మందకి 536 పోస్టులు విడుదల చేశారన్నారు. ఎనిమిది జిల్లాలో పూర్తిగా అన్యాయం చేశారని, ఏవో కుంటి సాకులు చూపుతూ అధికారులు వివక్షను చాటారన్నారు. ఐదు జిల్లాలలో చివరి క్వాలిఫైడ్ వరకు పోస్టులు ▶ 2లో

గుంటూరు ఛానల్

పొడిగింపు పనులు ప్రారంభించాలి

కలెక్టర్‌కు రైతుసంఘాల ఐక్యవేదిక వినతి

కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి-బాపట్ల

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగింపు పనులకు వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని పర్చూరు పెదనందిపాడు మండలాల రైతు సంఘాల ఐక్యవేదిక నాయకులు ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావుతో కలిసి బాపట్ల జిల్లా కలెక్టర్‌కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో వట్టిచెరుకూరు, ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను, బాపట్ల జిల్లా పర్చూరుతో సహా 5 మండలాలకు చెందిన 52 గ్రామాల్లో లక్ష మంది రైతులు, 80 వేల ఎకరాల సాగు, తాగు నీటి అవసరాల కోసం గత ఎనిమిదిన్నర దశాబ్దాలుగా గుంటూరు ఛానెల్ ను పర్చూరు వరకు పొడిగించాలని పోరాడుతూనే ఉన్నారని పేర్కొన్నారు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అనేక సార్లు గుంటూరు ఛానల్ పొడిగింపుపై అనేక అర్జీలు అందజేయడం జరిగిందన్నారు. రైతులు పోరాటాలు చేశారన్నారు. ముఖ్యమంత్రి స్పందించి హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఇప్పటికే గ్రామాలలో గ్రామసభలు నిర్విహించి నోటిఫికేషన్ ఇచ్చారని తెలిపారు. ఆర్.డి.ఒ స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించారన్నారు. బడ్జెట్లో గుంటూరు ఛానల్‌కు నిధులు కేటాయించకపోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరుతూ రైతులు వినతిపత్రం సమర్పించారని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో పెదనందిపాడు, పర్చూరు మండలాల రైతు సంఘాల ఐక్యవేదిక నాయకులు రమేష్ బాబు, కుర్ర హరిబాబు ఉన్నారు.

1998 డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వడం, కొన్ని జిల్లాలలో కంటి తుడుపుగా పోస్టులు మంజూరు చేయడం ఏమిటని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి క్వాలిఫైడ్‌కి ఉద్యోగాలు ఇస్తున్నట్లు ప్రకటిస్తే అధికారులు ఈ విధంగా చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేందుకు అధికారులు కుయుక్తులు పన్నినట్లుగా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు అన్ని జిల్లాలకు సమన్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అనంతరం డిఆర్‌ఒను కలసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జవాజి రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రవి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కెవి పిచ్చయ్య బాబు. యుటిఎఫ్ కార్యదర్శి రవి, సిఐటియు నాయకులు పిచ్చయ్య, క్వాలిఫైడ్స్ కో కన్వీనర్ రత్నబాబు, జిల్లా నాయకుడు జయరావు, పొదిలి ఖాదర్, మార్కాపురం ప్రసాద్, కష్ణ పాల్గొని మద్దతు తెలియజేశారు.

కంటి ఆపరేషన్‌కు తరలింపు

మద్దిపాడు : వైఎస్ఆర్ కంటి వెలుగు పథకం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించారు. 55 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యులు నిర్ధారించారు. మద్దిపాడు పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ దేవరకొండ మానస ఆధ్వర్యంలో వారిని ఆపరేషన్ల కోసం ప్రత్యేక బస్సులో గుంటూరు శంకర్ నేత్రాలయానికి మంగళవారం తరలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆనందమోహన్ రావు, డాక్టర్ జగదీష్ బాబు, సిహెచ్ఒ లలితమ్మ, పిహెచ్ఎన్‌లు నాగేశ్వరరావు. బాల కోటయ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుకూ రశీదు ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలి' అని గుంటూరు రేంజి ఐజి జి.పాలరాజు పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లాలోని పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ మంగళవారం స్థానిక పోలీసు కళ్యాణ మండపంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి ప్రత్యేకంగా విచ్చేసిన ఐజి పాలరాజుకి ఎస్పీ పుష్పగుచ్ఛం అందజేసి.. స్వాగతం పలికారు. సమావేశంలో ఐజి పాలరాజు మాట్లాడుతూ జిల్లాలో పోక్సో కేసులు, మహిళలకు సంబంధిత కేసులు, రోడ్డు ప్రమాదాలు, ప్రాపర్టీ కేసులు, మిస్సింగ్ కేసులు మొదలైన కేసులు అరికట్టే విధంగా ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు., మహిళలు, బాలికలు, చిన్నారులు మిస్సింగ్ ఫిర్యాదులు అందిన వెంటనే ప్రతిస్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పీ మల్లికగర్గ్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సంబంధిత కేసులలో పిడి చట్టం కూడా అమలు పరుస్తున్నామని, సంకల్పం అనే కార్యక్రమం ద్వారా కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పిస్తున్నామని ఐ.జికి తెలిపారు. గ్రామ/వార్డు సచివాలయ పరిధిలోని మహిళా పోలీసుల పనితీరు మెరుగుపరచాలని పోలీసు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అంకిత సురాన, ఏఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఏఎస్పీ (క్రైమ్) యస్.వి. శ్రీధర్‌రావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, డిఎస్‌బి డీఎస్పీ బి.మరియాదాసు, డిఎస్పీలు యు.నాగరాజు, నారాయణ స్వామి రెడ్డి, ట్రాఫిక్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ వెంకటేశ్వరరావు, లీగల్ అడ్వైజర్ వేణుగోపాల్, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఈతముక్కలలో ఉద్యోగ విజయోత్సవం

ప్రజాశక్తి- కొత్తపట్నం

మండల పరిధిలోని ఈతముక్కల ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగ విజయోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రాంగణ ఎంపికల్లో కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న 43 మంది విద్యార్థులకు వివిధ ప్రైవేటు సంస్థలలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అందులో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ ఏసు ప్రసాదరావు అధ్యక్షతన ఉద్యోగ విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి ఆర్జెడి నిర్మల్‌కుమార్ ప్రియ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలను ఉద్యోగాలలో చేర్పించేందుకు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆళ్ల రవీందర్ రెడ్డి, పాలిటెక్నిక్ కాలేజీ స్థల దాతల కుటుంబీకుడు జెట్టి శ్రీనివాసరెడ్డి, ఆర్‌వి.కష్ణయ్య, ఎంపిడిఒ సుజాత, గ్రామ సర్పంచి మేడికొండ సునీత,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'కవర్తపు'కు మాగుంట నివాళి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, స్వాతి పైప్స్ అధినేత కవర్తపు శ్రీనివాసరావుకు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి నివాళు లర్పించారు. స్థానిక రాంనగర్ 2వ లైన్‌లోని ఆయన స్వగృహంలో కవర్తపు శ్రీనివాసరావు చిత్రపటానికి మాగుంట పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి కవర్తపు శ్రీనివాసరావుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

నివాళులర్పిస్తున్న ఎంపీ మాగుంట

ఈ కార్యక్రమంలో సంతపేట సాయిబాబా మందిరం నిర్వాహకులు అళహరి చెంచల రావు, కవర్తపు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **TELAGAMANENI AJAY KRISHNA**, S/o. **SAI BABA** (Old Name), resident of D.No. 24-34-167, Flat No. 202, Sai Nidhi Towers, Santhapeta, Near Saibaba Temple, Ongole, Prakasam District, Andhra Pradesh. I have changed my name from **TELAGAMANENI AJAY KRISHNA** S/o. **SAI BABA** (Old Name) to **JILLELLAMUDI AJAY KRISHNA** S/o. **JILLELLAMUDI NAVEEN KUMAR** (Adopted Father) **(New name)**, Hence forth i will be known as **JILLELLAMUDI AJAY KRISHNA** will be applicable for all purposes

DATE OF BIRTH CHANGE

I,Ex No.Jc172488M,Ex Nb Sub, Name MANTHU VENKATA REDDY, Regt/corps EME,R/o D.No : 1-55a, Madana Pullala cheruvu village and post, Bestawaripeta Mandal, Prakasam District, Andhra Pradesh, Pin 523346, do here by declare that, I have changed my Wife's date of birth Name M. RAMA SUBBAMMA, Date of birth is date : 01-01-1951 as aadhar card, pan card and ppo.vide affidavit sworn before public notary dated : 21-04-2023

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS : 7/2023

Between:-

పాబోలు వెంకటేశ్వర్లు ...వాది

మరియు

మువ్వల సుబ్రమణ్యం ....ప్రతివాది

To

మువ్వల సుబ్రమణ్యం S/o లేటు ఆంజనేయులు
డోర్ నెం. 12-31, పర్చూరు, బాపట్ల జిల్లా .

పై నంబరు గల దావాను మీపై దాఖలుచేసి మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది. 08-05-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేనిఎడల మీపరోక్షమునందు దావాను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతిలో)

వాయిదా తేది :- 08-05-2023 **ఇట్లు**

రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH.శ్రీరమణి
న్యాయవాదులు,పర్చూరు.

మహారాజశ్రీ ఒకటవ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

OS No : 235/2019

ఆలపాటి జాన్సీలక్ష్మి ..... వాది

వర్సెస్

కందిమళ్ళ రామాంజనేయులు ...ప్రతివాది

To

కందిమళ్ళ రామాంజనేయులు,
తండ్రి నారాయణస్వామి, నివాసం
డోర్ నెంబర్,7-278(6/1) సుజాతనగర్,
ఫస్ట్ లైన్ ,ఒంగోలు ప్రకాశం జిల్లా

పై నెంబరు దావాలో పై కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ జారీ కానందున గౌరవ శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయమని ఆర్డర్ వేసినారు కావున మీరు వాయిదా రోజు తేది 17-05-2023 న ఉదయం 10:30 కి పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలరు లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

వద్దినేని రామమూర్తి
మారెళ్ల చంద్రశేఖర్
వాది తరపున న్యాయవాదులు, ఒంగోలు
సెల్ నెంబర్ **9701281549**

పాస్‌పోర్ట్ పోయినది

ప్రకాశం జిల్లా, ఒంగోలు, ఇస్లాంపేట-2, పటాన్ అరిఫ్‌ఖాన్, S/o రహమాన్ సంబంధించిన పాస్‌పోర్ట్ నెం. **L8714284.** ఒంగోలు రైల్వేస్టేషన్ నుండి ఇస్లాంపేటకు వెళుచుండగా మార్గమధ్యంలో పోయినది. దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

పటాన్ ఆరిఫ్‌ఖాన్
తండ్రి: రహమాన్, డోర్ నెం. 1-274(ఇ), ఇస్లాంపేట-2, 6వ లైన్, ఒంగోలు,

జనరల్ నోటీసు

మా క్లయింట్‌నూ, ఒంగోలులోని శ్రీనగర్ ఒకటో లైను కాపురస్తురాలు కర్నాటి వేంకట కృష్ణారెడ్డి గారి కుమార్తె కర్నాటి ధనలక్ష్మి నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యవన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింట్ సామి అనంతకుమార్ తండ్రి సుధాకర్ నుండి షెడ్యూల్ దాఖల స్థిరాస్తికి విక్రయ అగ్రిమెంటు పొంది రిజిస్టర్ చేయించు కొనుచున్నందున, సదరు షెడ్యూలు ఆస్తి గురించి ఎవరికైనను ఎట్టి ఆక్షేపణలు ఉన్నచో ఈ క్రింది సెల్ నెంబర్లను సంప్రదించి ఈరోజు నుండి 30 రోజులలోపు లిఖితపూర్వకంగా వారి ఆక్షేపణలు తెలుపుకొనవలసినది, తదుపరి వచ్చే ఆక్షేపణలు మా క్లయింట్‌ను బద్ధపరచవు .

షెడ్యూలు

ప్రకాశం జిల్లా ఒంగోలు సబ్. రి. యీలాకా ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన ముక్తినూతలపాడు గ్రామ పట్టా నెంబర్ 1266 రు దాఖలా సర్వేనెంబర్ 208/1 లో య.10-25 సెంట్లు లొ య.3-46 సెంట్లు లో ప్లాన్ దాఖలా ప్లాట్ నెంబర్ 38 ఖాళీ స్థలమునకు హద్దులు.

తూర్పు : రోడ్డు, యీ దిశ 33 అ. ల 4అం.లు .
దక్షిణం : ప్లాట్ నెంబర్ 39 రు స్థలం ఈ దిశ 62 అ.ల 6అ.లు. **పడమర :** ప్లాట్ నెంబర్ 41 రూ స్థలం ఈ దిశ 33 అ.ల 4 ఆం.లు.
ఉత్తరం : ప్లాట్ నెంబర్ 37 రు స్థలం, ఈ దిశ 62 అ.ల 6 అం.లు.

ఈ హద్దుల్లోని 2083 చ. అడుగులు లేక 28 గదుల 67 చ. అడుగుల లేక 231.4/9 చ గజములు లేక 193.47 చ. మీటర్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము.

ఇట్లు

NSK సత్యనారాయణ
అడ్వకేట్,ఒంగోలు
సెల్ : **8019988597,**
9160664206

పేదలకు 255 ఎకరాలు ఇస్తాం

(మొదటిపేజీ తరువాయి)

చేసినప్పటికి పనులు ప్రారంభించకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. జాప్యం చేసే గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలన్నారు. మురుగునీటి, పంటకాల్వల మరమ్మతులు, పూడికతీత పనులు చేపట్టాలని మంత్రి దష్టికి తెచ్చారు. అన్ని ప్రాంతాల వారికి జలవనరులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దోనంపూడిలో వైద్యశాల నిర్మాణం మొదలుకాకపోవడంపై అధికారులను ప్రశ్నించారు. అకాలవర్షాలతో దెబ్బతిన్న మొక్కజొన్న పంటను తక్షణమే ప్రభుత్వం కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

వేసవిలో తాగునీటి సమస్య తలెత్త కుండా అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా చెప్పారు. బాపట్ల జిల్లాలోని చెరువులన్నింటిని పూర్తిస్థాయిలో నింపామని జులై వరకు తాగునీటి సమస్య ఉండదని స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణ శివారు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటి రవాణాకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. తాగునీటి చెరువులన్నింటినీ శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జలజీవన్ మిషన్ పనులకు సకాలంలో టెండర్లు పిలిచి గుత్తెదారులు త్వరగా పనులు చేపట్టేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలు అంచనాలు రూపొందించేందుకు త్వరగా సర్వే చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

సమావేశంలో పాల్గొన్న బూచేపల్లి

రైతుల సమస్యలను పరిష్కరించాలి: ఉమ్మారెడ్డి

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో తెలుసుకొని పరిష్కరించాలని ఏ.పి లెజిస్లేటివ్ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు సూచించారు. రైతుల సమస్యలు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పంటకాల్వలలోకి సముద్రం నీరు వస్తున్నందున రైతులు నష్టపోతున్నారని ఆయన వివరించారు. భూగర్భజలాలు పెరగడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలి

లేటు ఖరీఫ్‌లో వచ్చిన ధాన్యం దిగుబడిని కొనుగోలు చేయాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ సూచించారు. అకాల వర్షంతో పంటలు దెబ్బతిని రైతులు నష్టపోతున్నారని తెలిపారు. రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. పంట కాలువలు, పూడికతీత పనులు చేపడితే వ్యవసాయరంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

కౌలురైతుల సమస్యలను విస్మరించొద్దు : ఎమ్మెల్సీ లక్ష్మణరావు

వ్యవసాయంలో 70 శాతంగా శ్రమించే కౌలు రైతులను అధికారులు విస్మరిస్తున్నారని శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. సిసిఆర్‌సి కార్డుల ద్వారా అధికంగా రుణాలు ఇవ్వాలన్నారు. పసుపు సాగుచేసే రైతులకు కనీస మద్దతుధర వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. బ్రిటీష్ కాలంలో నిర్మించిన గుంటూరు ఛానల్‌ను పత్తిపాడు నుంచి బాపట్ల జిల్లాలోకి విస్తరింప జేయాలన్నారు. కేవలం రూ.120 కోట్ల నిధులు వెచ్చిస్తే 50 వేల ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు. డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలన్నారు. నాడు-నేడు పాఠశాలల అభివృద్ధి కార్యక్రమంతో ఎంతో మేలు జరుగుతుందని ఆయన అభినందించారు. పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మౌలిక వసతులు కల్పించడం అభినందనీయమన్నారు.

వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన బాపట్లలో రైతులు పండించిన పంటలను పూర్తిస్థాయిలో ప్రభుత్వమే మద్దతుధరతో కొనుగోలు చేయాలని శాసనసభ్యులు కోన రఘుపతి కోరారు. ప్రస్తుతం ధాన్యం అధికంగా పండగా ప్రభుత్వం తక్కువగానే కొనుగోలు చేసిందని మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మంత్రిని కోరారు. నియోజకవర్గంలో దెబ్బతిన్న రహదారులకు మరమ్మతు పనులు చేయాలన్నారు.

చీరాల పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని చీరాల శాసనసభ్యులు కరణం బలరామకష్ణమూర్తి మంత్రిని కోరారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు.

సమావేశంలో ఎమ్మెల్సి పోతుల సునీత, జిల్లా సంయుక్త కలెక్టరు సి.హెచ్.శ్రీధర్, ఉమ్మడి ప్రకాశం జెడ్.పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, డి.ఆర్.ఓ కె. లక్ష్మీశివజ్యోతి, బుడా ఛైర్మన్ దేవినేని మల్లిఖార్జున, ఆర్.డి.ఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 3
బుధవారం 3 మే 2023

పెచ్చరిల్లిన దారి దోపిడీలు

పట్టపగలే కత్తులు చూపి దోచుకుంటున్న ముఠా ● రక్షణ కల్పించాలంటున్న స్థానికులు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

బైక్‌లపై ఒంటరిగా ప్రయాణిస్తున్న వ్యక్తులే లక్ష్యంగా మార్టూరు పరిసర ప్రాంతాలలో కత్తులతో బెదిరించి దోపిడీలకు పాల్పడుతున్న దొంగల ముఠా ఆగడాలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారిన కొంతమంది యువకులు అడ్డదారుల్లో ధనార్జనే ధ్యేయంగా దారిదోపిడీలకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.. గత నెలరోజుల వ్యవధిలో మండల పరిధిలోని జొన్నతాళి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులపై దారికాచి కత్తులు చూపి బెదిరించి వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు ముఠా సభ్యులను గత శుక్రవారం జొన్నతాళి గ్రామస్తులు సినీ ఫక్కీలో వెంటాడి పట్టుకొని మార్టూరు పోలీసులకు అప్పగించడం స్థానికంగా కలకలం రేపింది. జొన్నతాళి గ్రామానికి చెందిన 65 సంవత్సరాల కొప్పుల బసివిరెడ్డి ఏప్రిల్ 21 తేదీ రాత్రి 11 గంటల సమయంలో తాను పని చేసే అమరావతి స్పిన్నింగ్ మిల్లులో విధులు ముగించుకొని సైకిల్‌పై ఇంటికి వెళుతున్నాడు. మార్గ మధ్యంలో స్కూటర్‌పై వచ్చిన ఇద్దరు యువకులు బసివిరెడ్డిని ఆపి చిమ్మిరిబండ గ్రామానికి దారి ఎటు అంటూ ఒక్కసారిగా మెడపై కత్తిపెట్టి బెదిరించి అతని వద్ద ఉన్న కొద్దిపాటి నగదు, జేబులోని సెల్‌ఫోన్ లాక్కుని పారిపోయినట్లు బాధితుడు మీడియాకు చెప్పటం గమనార్హం. ఏప్రిల్ నెల 8వ తేదీన అదే గ్రామానికి చెందిన శగంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో పొలం వెళ్లి తిరిగి వస్తుండగా బైక్‌పై వచ్చిన ఇద్దరు యువకులు గంజాయి మత్తులో తూగుతూ.. ఒక్కసారిగా కత్తితో బెదిరించి అతని వద్ద ఉన్న రూ.10 వేలు విలువగల రెడ్‌మీ ఫోన్‌ను లాక్కొని పారిపోయారు. దీంతో బాధితుడు మార్టూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఏప్రిల్ 28వ తేదీ శుక్రవారం జొన్నతాళి గ్రామానికే చెందిన వావిలాల వెంకటేష్ తన పొలం నుంచి ఇంటికి వస్తుండగా

ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చి అడ్డగించారు. ఈ క్రమంలో వారి జేబులో కత్తి ఉండటాన్ని గమనించిన వెంకటేష్ వెంటనే సమీప పొలాల్లో పని చేస్తున్న రైతులను పెద్దగా కేకలు పెట్టి అప్రమత్తం చేయడంతో గంజాయి మత్తులో ఉన్న ఆ ఇద్దరు యువకులు అక్కడి నుంచి పరారయ్యే ప్రయత్నం చేశారు. వారు వెళ్లే దారిలో ఉన్న ఇతర రైతులను వీరు అప్రమత్తం చేసి పోలీసులకు సమాచార మిచ్చారు. దీంతో మార్గమధ్యంలో ఉన్న రైతులు ఆ ఇద్దరు యువకులను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఇటీవల జరిగిన మరో సంఘటనలో ఇదే జొన్నతాళి గ్రామ సమీపంలో ఓ గ్రానైట్ ఫ్యాక్టరీలో పనిచేసే ఓ వ్యక్తిని అడ్డగించి ఖరీదయిన సెల్‌ఫోన్‌తో పాటు రూ.9 వేలు నగదు చోరీ చేసినట్లు స్థానికుల సమాచారం.

గంజాయికి బానిసలై..

కొందరు యువకులు మత్తు పదార్థాలకు బానిసలై డబ్బు కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. ప్రస్తుతం పోలీసులు అదుపులో ఉన్న ఇద్దరు వ్యక్తుల్లో ఒకరు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి కావడం సంచలనం కలిగిస్తోంది. సదరు యువకుడు గతంలో గంజాయి సేవించి బ్లేడ్‌తో ఇతరులపై దాడి చేసిన ఘటనలను స్థానికులు చర్చించుకుంటున్నారు. పోలీసులకు పట్టుబడిన మరో యువకుడు మార్టూరులోని నేతాజీ నగర్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు సమాచారం. వీరితో పాటు మరి కొందరు యువకులు ముఠాగా ఏర్పడి ఈ తరహా దారిదోపిడీలకు పాల్పడుతున్నారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాగా గత నెలలో మార్టూరుకు అత్యంత సమీపంలో ఉన్న ఆదిజాంబవంతుల కాలనీలోని ఓ ఇంటి ఆవరణలో తోటలాగా పెంచుతున్న 17 గంజాయి మొక్కలను పర్చూరు ఎస్ఈబీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యశోధరాదేవి తన సిబ్బందితో దాడులు నిర్వహించి గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకోవడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మార్టూరుకు సమీపంలో జనావాసాల మధ్య ఆరు నెలలపాటు గంజాయి మొక్కలు సాగు చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడాన్ని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఇటీవల మార్టూరు సమీపంలోని బొల్లాపల్లి టోల్ ప్లాజా సమీపంలో పోలిసులు తనిఖీలు ముమ్మరం చేసి భారీగా గంజాయి తరలిస్తున్న ముఠాలను అదుపులోకి తీసుకున్నారు. అయినప్పటికీ చాపకింద నీరులా మార్టూరు ప్రాంతంలో విస్తరిస్తున్న గంజాయి వ్యాపారంపై కూడా దృష్టిపెట్టి విచ్చలవిడిగా విక్రయిస్తున్న గంజాయి అమ్మకాలను కూడా అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. మార్టూరు పరిసర గ్రామాల ప్రజలు చెన్నై, హైద్రాబాదు, బెంగుళూరు వంటి పట్టణాలకు నిర్భయంగా వెళ్లి వస్తుంటారు. ఇటీవల పట్టపగలే జరుగుతున్న ఇటువంటి దారిదోపిడీల పట్ల తీవ్ర భయాందోళనలు వ్యక్తపరుస్తున్నారు. పోలీస్‌లు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కత్తిపెట్టి ఫోన్ లాక్కున్నారు..

శ్రీనివాసరెడ్డి, జొన్నతాళి

పొలం నుంచి ఇంటికి వస్తుండగా గంజాయి మత్తులో ఉన్న ఇద్దరు యువకులు కత్తి మెడకుపెట్టి బెదిరించి జేబులో డబ్బులు లేకపోవడంతో ఖరీదైన సెల్ ఫోన్‌ను లాక్కొని అక్కడి నుంచి ఉడాయించారు. పట్టపగలే ఇలా దోపిడీకి పాల్పడుతుండడంతో కుటుంబాలతో పొలం వెళ్లాలంటేనే భయం వేస్తోంది. ఇటువంటి దుండగులను పోలీసులు కఠినంగా శిక్షించాలి.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలు

ప్రజాశక్తి-వేటపాలెం

గాయపడిన మహిళ

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారం మేరకు సెయింట్ ఆన్స్ కళాశాల లోపలకు వెళ్లే మలుపు వైపు అమరావతి పెదమత్తూరుకు చెందిన రామావత్ శ్రీనివాసరావు మోటారు సైకిలుపై వస్తున్నాడు. స్టువర్టుపురానికి చెందిన మహిళ తన కుమారుడిని స్కూటీపై ఎక్కించుకొని వస్తుండగా రెండు బైకులూ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో స్కూటీపై వచ్చిన మహిళ ఎడమ కాలుకు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రురాలిని 108 వాహనంలో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

మంటలనార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

ఏల్చూరులో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని ఏల్చూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పక్కనే ఉన్న పూరిల్లు దగ్ధమైంది. దీంతో ఇంటిలో ఉన్న 25 వేల రూపాయలు నగదు, పట్టాదార్ పాస్ పుస్తకం, నాలుగు బస్తాల బియ్యం, బట్టలు కాలిపోయి కట్టుబట్టలతో మిగిలిపోయామని బాధితులు మల్లెం గాలెయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. గాలెయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం 7 గంటల కల్లా కుటుంబ సభ్యులు ఇంటిలో పనులు ముగించుకుని పొలం పనులకు వెళ్లారు. ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూరింటికి నిప్పు అంటుకుంది. దీనికి తోడు ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో గ్యాస్ సిలిండర్ ఉండటంతో స్థానికులు ఇంటి దగ్గరకు పోవడానికి సాహసించలేదు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక దళం సిబ్బంది వచ్చి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. దీంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

పిడుగుపాటుతో నష్టపోయిన రైతుకు సాయం అందిస్తున్న దాత

నష్టపోయిన రైతుకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-బాపట్ల

పిడుగుపాటుకు వరికుప్ప దగ్ధమై నష్టపోయిన రైతుకు యువ పారిశ్రామికవేత్త కాటి విజయకుమార్ (ఆర్మీ విజయ్) రూ.50 వేలు ఆర్థిక సాయాన్ని మంగళవారం అందజేశారు. బాపట్ల మండలం మూలపాలెం గ్రామానికి చెందిన మార్పు ఆనందరావుకు చెందిన రెండున్నర ఎకరం వరికుప్ప ఆదివారం అర్ధరాత్రి పడిన పిడుగు పాటుకు పూర్తిగా దగ్ధమైంది. నష్టపోయిన రైతు వివరాలను సన్నిహితుల ద్వారా తెలుసుకున్న విజయ్ నష్టపోయిన రైతు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి వరి సాగు చేసి ధాన్యం ఇంటికి చేరే తరుణంలో అకాల వర్షం ధాటికి పిడుగుపడి వరికుప్ప దగ్ధం కావడం బాధాకరమని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు బిళ్లా స్టాన్లీ విమల్ కుమార్, బిళ్లా కమల్ కుమార్, జోగి బుల్లెబ్బాయి, వడ్డిముక్కల మోషే, బెజ్జం రాజు, సాధు వీరయ్య, గొర్రుముచ్చు వసంతరావు, డక్కుమళ్ల అంకాలు, సునీల్ పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థుల ప్రవేశ ఎంపిక

ప్రజాశక్తి-చీరాల

బాపట్ల జిల్లా సూర్యలంకలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్లో ఉన్న కేంద్రీయ విద్యాలయంలో ఒకటో తరగతిలో మిగిలిన అడ్మిషన్లకు ఆర్టిఇ (ఫ్రీ సీట్లు) ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సీట్లను భర్తీ చేసేందుకు రెండోసారి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ బొలిమెర నాగేశ్వరరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థుల తల్లిదండ్రులు 31మార్చి 2023 నాటికి ఆరు సంవత్సరాలు నిండి ఉండాలని తెలిపారు. ఒకటో తరగతి దరఖాస్తులకు ఈ నెల 4 తేదీ నుంచి 11వ తేదీ వరకు పాఠశాలకు వచ్చి ఆఫ్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. 11వ తరగతికి ఆఫ్‌లైన్‌లో సీబీఎస్ఇ సంపాదించాలని తెలిపారు. ఆసక్తి గల తల్లిదండ్రులు తమ పిల్లల ధృవీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, ఆధార కార్డు, పత్రాలతో పాఠశాలను సంప్రదించాలని తెలిపారు.

వైద్య శిబిరంలో 200 మందికి కంటి పరీక్షలు

ప్రజాశక్తి-పంగులూరు

ఉచిత వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యురాలు

పంగులూరు మండలంలోని అలవల పాడు గ్రామంలో, మంగళవారం కిమ్స్ హాస్పిటల్స్ ఒంగోలు వారు నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు, మెగా కంటి వైద్యశిబిర సమన్వయకర్త తాళ్లూరి రామాంజనేయులు తెలిపారు. అలవలపాడు లోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఈ వైద్య శిబిరానికి, అలవలపాడు గ్రామంతో పాటు, తూర్పు కొప్పెరపాడు, తూర్పు తక్కెలపాడు, గ్రామాల నుంచి ప్రజలు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ శిబిరంలో కిమ్స్ కంటి వైద్య నిపుణురాలు డాక్టరు బెల్లగంటి హైందవి సుమారు 200 మంది కంటి రోగులను పరీక్షించి, తగు సలహాలు, సూచనలు చేశారు. కంటి లోపల శుక్లాలతో ఉన్న సుమారు 56 మందిని ఎంపిక చేశారని, వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తారని రామాంజనేయులు తెలిపారు. శుక్లాల ఆపరేషన్‌కు ఎంపిక చేసిన వారిని, బుధవారం ఉదయం 10 గంటలకు కిమ్స్ హాస్పిటల్ ఉచిత బస్సు ద్వారా హాస్పటల్ తీసుకువెళ్లి, వారికి ఆపరేషన్ నిర్వహిస్తామని, మరలా ఉచిత బస్సు ద్వారా వారిని అలవలపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద దించుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ జకరయ్య, కిమ్స్ హాస్పిటల్స్ పిఆర్వో పీ కాలేషా, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడిన బిటెక్ విద్యార్థి మృతి

ప్రజాశక్తి -శింగరాయకొండ

మనోజ్‌కుమార్ (ఫైల్)

శింగరాయకొండ జాతీయ రహదారి మీద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక బీటెక్ విద్యార్థి మృతి చెందిన సంఘటన తెలిసిందే. అదే ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మరో విద్యార్థి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడని ఎస్ఐ ఫిరోజా ఫాతిమా తెలిపారు. నెల్లూరు జిల్లాకు చెందిన వీరు కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనలియర్ చదువుతున్నారు. శనివారం రాత్రి శింగరాయకొండలో సినిమా చూసి బైక్‌కు పెట్రోల్ పోయించుకుని తిరిగి వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో షేక్ ఆరిఫ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో గాయపడిన మనోజ్ కుమార్(19) గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. వీరిద్దరూ నెల్లూరు జిల్లాకు చెందిన వారే. మనోజ్ కుమార్‌ది ఏఎస్ పేట మండలం పందిపాడు గ్రామం కాగా కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్నారు. సరదాగా వచ్చి శింగరాయకొండలో సినిమా చూసి తిరిగి వెళుతుండగా జాతీయ రహదారి మీద ప్రమాదంలో మృతి చెందారు. మంగళవారం శింగరాయకొండ ఎస్ఐ షేక్ మహబూబ్ బాషా, మనోజ్ కుమార్ మృతదేహానికి శవపంచనామా పూర్తి చేశారు.

కోట సచ్చిదానంద శాస్త్రికి పురస్కారం

రాష్ట్రపతి చేతుల మీదగా పద్మశ్రీ అవార్డు అందుకుంటున్న శాస్త్రి

ప్రజాశక్తి-అద్దంకి: ప్రముఖ హరికథా విద్వాంసులు, అద్దంకికి చెందిన కోట సచ్చిదానం ద శాస్త్రికి పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మల జీవన సాఫల్య పురస్కారం అందజేయనున్నట్లు అద్దంకి సాహితీ మిత్రమండలి తెలియజేసింది. కోట సచ్చిదానందశాస్త్రి 2023వ సంవత్సరపు పద్మశ్రీ పురస్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా స్వీకరించడం ద్వారా హరికథకు, అద్దంకికి ఎనలేని ఖ్యాతి దక్కినట్లుగా భావిస్తున్నామని, ఈ సందర్భంగా పుట్టంరాజు బుల్లెయ్య-రామలక్ష్మమ్మల జీవన సాఫల్య పురస్కారాన్ని కోట సచ్చిదానంద శాస్త్రికి అందజేయనున్నట్లు ట్రస్టు అధ్యక్షుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమం సాహితీ మిత్రమండలి ఆధ్వర్యాన విశ్వభారతి కాలేజి సమీపాన గల హరిహరగోకుల క్షేత్రంలో 21వ తేదీ సాయంత్రం జరుగుతుందని, పురస్కార ద్రవ్యం కింద 21,116, పట్టుబట్టలను, జ్ఞాపికను పురస్కార గ్రహీతకు అందజేయనున్నట్లు సాహితీ మిత్ర మండలి అధ్యక్షుడు లక్కరాజు చంద్రశేఖర్ తెలిపారు.

సర్పంచుల బేలచూపులు

- నిధుల లేమితో నీరసపడిన గ్రామ పంచాయతీ వ్యవస్థ
- ఫండ్స్ కోసం రెండేళ్లుగా ఎదురు చూపులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు గడచిన రెండేళ్లుగా ఎలాంటి నిధులు విడుదల కావడం లేదు. సర్పంచ్‌లు తమ గ్రామాల అభివృద్ధికి ఎలాంటి పనులు కూడా చేపట్టలేని దుస్థితి. తమ పంచాయతీల్లో రోడ్లు, మురుగు కాలువలు, తాగునీటి వసతులు కూడా కల్పించలేని దుర్భర స్థితిలో సర్పంచ్‌లున్నారు. గ్రామాభివృద్ధి చేద్దామన్న తలంపుతో గెలుపొందిన సర్పంచులు నిధులు లేకపోవడంతో బేలచూపులు చూస్తున్నారు. దీంతోపాటు సచివాలయ వ్యవస్థ రాక, వాలంటీర్ల ఏర్పాటు కారణంగా గ్రామాల్లో సర్పంచ్ పదవి నామమాత్రం అయింది. సర్పంచ్‌లకు అధికారాలు, నిధులు లేక మొత్తంగా గ్రామ పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం అవుతోంది. బాపట్ల జిల్లాలో 459 పంచాయతీలు ఉన్నాయి. ఏటా పంచాయతీలకు స్థానికంగా ఆస్థి పన్నుతో పాటు ఆస్తుల క్రయవిక్రయాల ద్వారా, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం ద్వారా కొంత నిధులు వస్తాయి. కేంద్ర ఆర్థిక సంఘం నిధులు, తలసరి గ్రాంట్, సీనరేజ్, రిజిస్ట్రేషన్ సర్‌చార్జ్ లాంటి ద్వారా నిధులు సమకూరుతాయి. పంచాయతీల పరిధిలో ఇసుక, మైనింగ్, గ్రావెల్ క్వారీలు ఉంటే మరింతగా ఆదాయం సమకూరుతుంది. అలానే రాష్ట్రప్రభుత్వం ద్వారా గ్రామ జనాభాకు అనుగుణంగా తలసరి గ్రాంట్‌లు వస్తాయి. అయితే గడచిన రెండేళ్లుగా పంచాయతీలకు వస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమ ఖాతాలో జమ చేసుకుంటోంది. పంచాయతీ ఖాతాలో జమ కావలసిన పలు నిధులు ప్రభుత్వ అధీనంలోని సిఎఫ్ఎమ్ఎస్‌లో జమ అవుతున్నాయి. ఈ ఖాతాలో జమ అయిన నిధులు ప్రభుత్వం విడుదల చేస్తేసే పంచాయతీలకు చేరుతాయి. రెండేళ్లుగా నిధుల లేమితో ఇబ్బందులు పడుతున్న రాష్ట్రప్రభుత్వం పంచాయతీ నిధులను దారి మళ్లించి సంక్షేమ పథకాలకు వాడుతున్నట్లు చెబుతున్నారు. ఇలా గడిచిన రెండేళ్లలో గ్రామ పంచాయతీలు తమకు చేరాల్సిన సుమారు రూ.300 కోట్ల నిధులను కోల్పోయినట్లు తెలుస్తోంది. ఈ కారణంగా పంచాయతీలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేకపోయాయి. ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన పంచాయతీరాజ్ అవార్డుల ప్రధాన ఉత్సవంలో ఆంధ్రప్రదేశ్‌కు ఒక అవార్డు కూడా రాకపోవడానికి కారణం స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులను రాష్ట్రప్రభుత్వం ఇవ్వకపోవటమే ముఖ్యమైన కారణమని సర్పంచ్‌లు పేర్కొంటున్నారు. రాష్ట్రంలోని పంచాయతీలు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టని కారణంగానే తాము ఎలాంటి అవార్డుకు నోచుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఢిల్లీ వెళ్లిన ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం నేతలు అక్కడ పంచాయతీ రాజ్ శాఖ కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్‌ను కలిసి రాష్ట్రంలోని పంచాయతీలకు గత సంవత్సరం రెండు విడతలుగా రావలసిన 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిఎఫ్ఎంఎస్‌లోకి నిధులను వేయటం లేదని, కేంద్రంతో పిఎఫ్ఎంఎస్‌ని గ్రామ పంచాయతీలకు లింకేజీ చేయలేదని, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన అయిదో ఆర్థిక సంఘం చైర్మన్ నిధులను కూడా ఆంధ్రప్రదేశ్ సర్పంచులకు ఇవ్వనందున నిధుల విడుదల చేయడం లేదని చెప్పారు. ముందు మీరు మీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర ప్రభుత్వం పిఎఫ్ఎంఎస్ లింకేజీ, అయిదో ఆర్థిక సంఘం ద్వారా గడిచిన రెండు సంవత్సరాల నిధులను విడుదల చేస్తే గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి వచ్చే నిధులను అందజేస్తామని ఈ సందర్భంగా చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని రాష్ట్రానికి రావలసిన 15వ ఆర్థిక సంఘం నిధులను, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులను నేరుగా కోతలు లేకుండా గ్రామ పంచాయతీలకు ఇవ్వాలని సర్పంచ్‌లు కోరుతున్నారు. అలానే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన 2022-2023, 2023-24 ఆర్థిక సంవత్సరం నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2,010 కోట్లు త్వరితంగా విడుదల అయ్యేలా చూడాలని కోరుతున్నారు.

వేసవి శిక్షణ తరగతుల విద్యార్థులతో ఉపాధ్యాయులు

వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

టిఎం రావు ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుకునే విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులను మంగళవారం నుంచి ప్రారంభించినట్లు హెచ్‌ఎం సి రామకోటేశ్వరరావు తెలిపారు. ఈ తరగతులను కరస్పాండెంట్ మల్లిఖార్జునరావు ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులలో స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్‌పై శిక్షణ, హాండ్ రైటింగ్ వంటి వాటిలో శిక్షణ ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోరే వజ్రమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గొట్టిపాటి రవికుమార్

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి పట్టణంలోని 10వ వార్డులో కోరే సురేంద్రనాథ్ మాతృమూర్తి కోరే వజ్రమ్మ ఇటీవల స్వర్గస్తులు కాగా ఆమె కుటుంబాన్ని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. సోమవారం వారి నివాసానికి వెళ్లి వజ్రమ్మ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలలో గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో సిహెచ్ కృష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నక్కబొక్కలపాడు, వైదన గ్రామంలోని జగనన్న కాలనీలోని నూతనంగా నిర్మిస్తున్న హాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణాల లబ్ధిదారులతో ఎంపీడీవో మాట్లాడుతూ జగనన్న కాలనీలలో ప్రభుత్వం సకల సౌకర్యాలు అందజేసి, మోడల్ కాలనీలుగా తీర్చిదిద్దుతుంది అన్నారు. బిల్లులు రావని అపోహను వీడి ప్రతి ఒక్కరూ గృహ నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామాలలో పారిశుధ్య పనులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా, రోడ్ల పక్కనే ఎరువు దిబ్బలు పోయకుండా సర్పంచులు, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కొమ్మినేనివారిపాలెం గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఆయన పరిశీలించారు. వేసవి దృష్ట్యా ఉదయాన్నే పనికి వచ్చి నిర్దేశించిన పనిని పూర్తి చేసుకోవాలన్నారు. ఒకరి జాబు కార్డుపై మరొకరు పనులకు రావద్దని జాబు కార్డు లేనివారు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈయన వెంట గ్రామ సర్పంచులు ధూళిపాళ్ల బులిరామయ్య, మేడ జయలక్ష్మి, మేడ శివ దుర్గ పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

దాచూరి రామిరెడ్డికి నివాళి అర్పిస్తున్న యుటిఎఫ్ ఉపాధ్యాయులు

ఉద్యమ నేత దాచూరికి ఘన నివాళి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన ఉద్యమ నాయకుడు దాచూరి రామిరెడ్డి ప్రతి ఉపాధ్యాయుడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని యూటీఎఫ్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం యూటీఎఫ్ మార్టూరు శాఖ అధ్యక్ష కార్యదర్శులు బండారు ఆదినారాయణ, పోపూరి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు దాచూరి రామిరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ బాపట్ల జిల్లా కార్యదర్శి కందిమళ్ల రవిబాబు, గరిమిడి శ్రీనివాసరావు, వేణు, కట్ట రంగస్వామి, షేక్ మౌలాలి, సూర్యప్రకాష్, షేక్ షబ్బీర్, నారాయణరెడ్డి, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ భవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేదరమెట్ల: యుటిఎఫ్ వ్యవస్థాపకులు, శాసనమండలి మాజీ సభ్యులు, దివంగత దాచూరి రామిరెడ్డి ఏడో వర్ధంతి కార్యక్రమాన్ని మేదరమెట్లలో మంగళవారం యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా రామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు పి హరిబాబు మాట్లాడుతూ రామిరెడ్డి యుటిఎఫ్ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండలకార్యదర్శి కంచర్ల పోతురాజు, వెంకటేశ్వరరెడ్డి, ఓ శ్రీనివాసరావు, బొనిగల శ్రీనివాసరావు, భక్తరాజ్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మేదరమెట్లలో రామిరెడ్డికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థి అనిల్‌కు అవార్డు అందిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా, (చిత్రంలో) అధికారులు, ప్రజాప్రతినిధులు

ఇంటర్ ఫలితాల్లో రేపల్లె విద్యార్థికి ప్రథమ స్థానం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్రంలోని 419 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మొదటి స్థానంలో నిలిచిన రేపల్లె ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థి అనిల్‌కు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు సౌజన్యంతో బాపట్ల జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు సమక్షంలో రూ.5 వేల నగదును ప్రోత్సాహక బహుమతిగా ఇచ్చారు. కలెక్టరేట్‌లో జరిగిన డిఆర్‌సి సమావేశంలో విద్యార్థి అనిల్‌ను అభినందించారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా రేపల్లె ప్రభుత్వ జూనియర్ కాలేజీకి చెందిన అనిల్ అనే విద్యార్థి రాష్ట్రంలోని 419 జూనియర్ కాలేజీల్లో మొదటి స్థానంలో నిలిచినట్లు ఎమ్మెల్సీ లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు ప్రశంసించారు. విద్యార్థి అనిల్ రెండో తరగతిలోనే ఒరిస్సా రాష్ట్రం నుంచి వచ్చి రేపల్లె ప్రాంతంలో ఉన్న బెతస్థా బేబీ హోమ్‌లో ఉంటూ చదువులో రాణించడం గొప్ప విషయమని అన్నారు. తన పేదరికాన్ని సైతం జయించాడని కొనియాడారు. విద్యార్థులందరూ అనిల్‌ను ఆదర్శంగా తీసుకుని చదువులో రాణించాలని అన్నారు. గవర్నమెంట్ జూనియర్ కళాశాల రేపల్లెలో ఎంపిసిలో 1000కి 984 మార్కులు సాధించిన అనిల్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి సుధాకరరావు, అధ్యాపకులు డి శివనాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య పాల్గొన్నారు.

ఎడ్ల బండ లాగుడు పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-రేపల్లె

ఎడ్ల బండ లాగుడు పోటీలకు రైతుల నుంచి మంచి స్పందన లభించిందని నిర్వాహకులు సుదర్శన్ తెలిపారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు సహకారంతో పట్టణంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం ఎడ్ల బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మొత్తం 16 జతల ఎడ్లు ఈ పోటీలలో పాల్గొన్నట్లు తెలిపారు. మేడే సందర్భంగా ఈ పోటీలను నిర్వహించినట్లు చెప్పారు. గెలుపొందిన ఎడ్లకు ప్రథమ బహుమతి రూ.12 వేలు ద్వితీయ బహుమతి రూ.10 వేలు ఇతర కన్సోలేషన్ బహుమతులు ఉన్నట్లు చెప్పారు.

ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- రూ.1,290 కోట్లతో తాగునీటి ప్రాజెక్టు
- మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

వాటర్‌గ్రిడ్‌ను పరిశీలిస్తున్న మంత్రి సురేష్

.ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

పశ్చిమ ప్రాంతంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గొట్టిపడియ వాటర్ గ్రిడ్‌ను మంజూరు చేసినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. మండల పరిధిలోని గొట్టిపడియ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న వాటర్ గ్రిడ్‌ను పనులను మంత్రి సురేష్, మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో ప్రాజెక్టు వద్ద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండ పాలెం నియోజకవర్గ లోని 1,067 హాబిటేషన్లకు తాగునీరు అందించేందుకు రూ.1290 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. గొట్టిపడియ వద్ద అందుకు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. గొట్టిపడియ వద్ద నుంచి నాలుగు నియోజకవర్గాల పరిధిలోని గ్రామాలకు నీరు చేర్చేందుకు 4 వేల కిలోమీటర్ల పొడవునా పైప్ లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందు కోసం 81 పంప్ హౌస్‌లు, 77 సంపులు, 15 ఓవర్ హెడ్ బాలెన్సింగ్ రిజర్వాయర్లు , 22 గ్రౌండ్‌లెవెల్ బాలెన్సింగ్ రిజర్వాయర్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ఇంటెక్ వెల్‌కమ్ పంప్ హౌస్ ద్వారా మరో 1,657 గ్రామాలకు ఉపయోగకరంగా చేపట్టే నిర్మాణాల పనుల కోసం ఇప్పటికే రూ.47 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. మరో రూ. 28 కోట్లు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ బాలమురళి కష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మర్దన్ అలీ, కనిగిరి, యర్రగొండపాలెం డిఇలు ప్రతాప్, రామకష్ణ,ఎఇలు, గుత్తేదారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన డాక్టర్ 'బత్తుల'

ప్రజాశక్తి -శింగరాయకొండ

ముఖ్యమంత్రి తో డాక్టర్ బత్తుల కుటుంబ సభ్యులు

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని వైసిపి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి ఎపిఎస్ ఆర్‌టిసి నెల్లూరు జోనల్ చైర్మన్ బత్తుల సుప్రజా రెడ్డి, కుటుంబ సభ్యులు సోమవారం రాత్రి కలిశారు. తాడేపల్లిలో ఆయన నివాసంలో ముఖ్య మంత్రిని కలిసి ఇటీవల జరిగిన తమ కుమార్తై వివాహ రిసెప్షన్ వేడుకలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి శింగరాయకొండలో ఇనాం భూములు రిజిస్ట్రేషన్ కావడం లేదని రిజిస్ట్రేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. శింగరాయకొండ అయితా రామయ్య శెట్టి సత్రాన్ని పునరుద్ధరించి ఆర్యవైశ్యులకు అండగా నిలవాలని కోరారు. భైరాగి మాన్యం భూములను రిజిస్ట్రేషన్ చేయించాలని కోరారు. పాలేరు- టగుంట ఛానల్ పొడిగించి రైతులను ఆదుకోవాలని కోరారు. పాలేరు, మన్నేరు నదులపై చెక్ డ్యాములు నిర్మించాలని కోరారు. పాత పాలేరు పాకల వద్ద మరో చెక్ డాం ఏర్పాటు చేయాలని కోరారు. శింగరాయకొండ వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆర్చికి సంబంధించిన ఫొటోలను ముఖ్య మంత్రికి చూపించారు. శింగరాయకొండ గ్రామ పంచాయతీని నగర పంచాయతీగా మార్పు చేయాలని కోరారు. శింగరాయకొండ గ్రామ పంచాయతీలో డ్రైనేజీ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరారు. స్పందించిన ముఖ్య మంత్రి పరిశీలించి తప్పకుండా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, బత్తుల సుప్రజా రెడ్డి, వారి ఇద్దరు కుమార్తైలు,అల్లుళ్ల పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-చీమకుర్తి

రక్తదానం చేస్తున్న నాయకులు

మేడే వారోత్స వాత్సవాలలో భాగంగా సిఐటియు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ కమిటీల ఆధ్వర్యంలో మంగళ వారం రక్తదానం శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ జవహర్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు ప్రారంభించారు. అనం తరం వారు మాట్లాడుతూ అన్ని దానాలల్లో రక్తదానం మిన్న అని తెలిపారు. మేడే వారోత్సవాల్లో భాగంగా రక్తదానం శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు వీరాంజనేయులు, పల్లాపల్లి ఆంజనేయులు, సిఐటియు నాయకుడు టి,శ్రీను, కార్మికులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు, డివైఎఫ్ఐ మండల కన్వీనర్‌పి. విజయ్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దేవరాజు,రైతు సంఘం మండల కార్యదర్శి కె.చిన్నపురెడ్డి, కెవిపిఎస్ మండల కార్యదర్శి టి.రామారావు, ప్రజా సంఘాల నాయకులు, మన్నం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కురిచేడు : మేడే ఉత్సవాలలో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఎపి ఆశా కార్యకర్తల యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండాను సీనియర్ కార్యకర్త వెంకటలక్ష్మి మంగళవారం ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో వేమా యోగేశ్వరమ్మ, సిఐటియు మండల కార్యదర్శి నాగమల్లేశ్వరి, సుకన్య, లక్ష్మి, కృపమ్మ, సుగుణ కుమారి, కమల మేరి, అనురాధ, షేక్ మహబుల్లా నాగమణి తదితరులు పాల్గొన్నారు.

దాచూరి రామిరెడ్డి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

'దాచూరి' సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-దర్శి

యుటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా అమరజీవి దాచూరి రామిరెడ్డి సేవలు మరువలేనివని యుటిఎఫ్ సీనియర్ నాయకుడు అట్లూరి రామారావు తెలిపారు. యుటిఎఫ్ కార్యాలయంలో పిడిఎఫ్ మాజీ ఫ్లోర్ లీడరు దాచూరి రామిరెడ్డి 7వ వర్ధంతి యుటిఎఫ్ అధ్యక్షుడు మీనిగ శ్రీను అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు జెవి.సుధాకర్, వక్తలు మాట్లాడుతూ దాచూరి రామిరెడ్డి యుటిఎఫ్ అభివృద్ధికి ఎనలేని కృషి చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీగా ఉపాధ్యాయుల సమస్యలను శాసన మండలిలో వెలిగెత్తి చాటేవారన్నారు. తొలుత రామిరెడ్డి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రోశయ్య, పెంచలయ్య, ఖాశిం, రామారావు, ప్రసాదరావు, రామాంజనేయులు, రామిరెడ్డి, భాస్కరరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎల్ఐసి ఎఒఐ

అఖిలభారత మహాసభలు జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఒంగోలు

మాట్లాడుతున్న ఎల్ఐసి ఎఒఐ జోనల్ ప్రధాన కార్యదర్శి నరసింహారావు

ఈనెల 21,22,23 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహిస్తున్న ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఎఒఐ) 6వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సౌత్ సెంట్రల్ జోన్ జోనల్ ప్రధాన కార్యదర్శి పిఎల్.నరసింహారావు కోరారు. ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఎఒఐ) నెల్లూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం మంగళవారం ఒంగోలులోని సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద ఇన్సూరెన్స్ సంస్థ అయిన ఎల్ఐసిని కార్పొరేట్ వ్యాపారస్తులకు దారా దత్తం చేయడానికి మోడీ ప్రభుత్వం శతవిధాల ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ ప్రయత్నాలను తిప్పి కొట్టడం కోసం ఎల్ఐసి ఎఒఐ సమరశీల పోరాటాలను నిర్వహిస్తుందన్నారు.'బీమా సుగం' మొదలైన ప్రతిపాదనలను ఐఆర్‌డిఎఐ వద్ద నిర్వహించిన ధర్నా ద్వారా తాత్కాలికంగా వెనక్కి కొట్టగలినట్లు ఆయన పేర్కొన్నారు. పాలసీదారుల, ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు భవిష్యత్తులో మరిన్ని పోరాటాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అలాంటి పోరాటాలకు రూపకల్పన చేయడం కోసం ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బెజవాడ శివయ్య, కె.నరసింహారావు, నాయకులు బాలచంద్రం, ధనుంజయ, రామకోటిరెడ్డి, వెంకటరావు, హనుమంతరావు,సుబ్బారావు,బసవయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బూచేపల్లి వెంకాయమ్మను సన్మానిస్తున్న చంద్రకాంత్

బూచేపల్లి వెంకాయమ్మకు సన్మానం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సోమవారం శ్రీశైలం బయలు దేరారు. ఈ విషయం గురించి తెలుసుకున్న జడ్‌పిటిసి లతాబాయి భర్త చంద్రకాంత్ నాయక్ దోర్నాలలో వెంకాయమ్మ, శివప్రసాద్‌కు రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువలతో ఘనంగా సన్మానించారు. మండలానికి జడ్‌పి నిధులు కేటాయించి అభివృద్ధికి పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జోగి వెంకట నారాయణ, నాయకులు ఇస్మాయిల్, అల్లు ఆంజనేయ రెడ్డి, మహమ్మద్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

నేడు వైపాలెంకు మంత్రి సురేష్ రాక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం -2 సచివాలయం పరిధిలోని ఇందిరా నగర్‌లో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబుల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొనాలని ఎంపిడిఒ రంగసుబ్బరాయుడు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

కొమరోలు : మండల పరిధిలోని రెడ్డి చర్ల గ్రామ సచివాలయంలో డాక్టర్ పాలుగుళ్ల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచి ఉమాదేవి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, సచి వాలయానికి వచ్చే ప్రజలకు ఈ చలివేంద్రం ఎంతోగానో ఉపయోగ పడుతుందన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన డాక్టర్ మోహన్‌రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పాలుగుళ్ల మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు శ్రీనివాసరాజు, గురువారెడ్డి, పంచాయతీ సెక్రెటరీ నవీన, విఆర్ఒ ఓబుళపతి, వెటర్నరీ అసిస్టెంట్ చాణిక్య, డిజిటల్ అసిస్టెంట్ జైసింహా, మహిళా పోలీసు శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆహార పొట్లాలు అందజేస్తున్న దృశ్యం

శిద్దా సురేష్ జన్మదిన వేడుకలు

చీమకుర్తి : రోటరీక్లబ్ సర్వీస్ ప్రాజెక్టు ఏరియా చైర్మన్ యువపారిశ్రామిక వేత్త శిద్దా సురేష్‌కుమార్ జన్మదిన వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రోటరీక్లబ్ బస్టాండ్ సెంటర్‌లో భారీ కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ నాయకులు మాట్లాడుతూ శిద్దా సురేష్‌కుమార్ బస్టాండ్‌లో ఏడాది పొడవునా ఉచిత మినరల్ మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నారన్నారు. పేదలకు ప్రతిరోజు పేదలకు మధ్యాహ్నం భోజనం ప్యాకెట్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ నాయకులు వెంకటేశ్వర్లు, వీరారెడ్డి, ముప్పూరి చలమయ్య, తిరుపతిరెడ్డి, రామకృష్ణ, ఫణి, కరుణాకరరెడ్డి, సునీల్‌రెడ్డి, అశోక్, మధుబాబు, సుమంత్, యలమంద తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి తెలిపారు. మార్కాపురం పట్టణంలోని 23వ వార్డులో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ముచ్చటించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల గురించి వారికి వివరించారు. ప్రజల సమస్యల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ సచివాలయం, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. స్థానిక సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసిపి

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

రాష్ట్ర నాయకులు మీర్జా షంషేర్ అలీ బేగ్, మార్కాపురం మున్సిపాల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, చాతారాజుపల్లి అంజమ్మ, కౌన్సిలర్లు దూదేకుల ప్రసాద్, బుశెట్టి నాగేశ్వరరావు, దారివేముల హర్షిత బాబీ, దొడ్డ భాగ్యలక్ష్మి, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **పిసిపల్లి :** పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదనరావు తెలిపారు. మండల పరిధిలోని అయ్యవారిపల్లె గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకూ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అత్తాల జఫన్య, మురుగమ్మి ఎంపిటిసి చెరుకూరి సతీష్, సచివాలయ మండల కన్వీనర్ శీలం సుదర్శనం, సొసైటీ అధ్యక్షుడు పోలు జయరామిరెడ్డి, జడ్‌పిటిసి పెద్దిరెడ్డి ప్రసన్న, మారేళ్ల సర్పంచి పరిమి వెంకటరావు, నాయకులు బొడ్డుబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎపిపిగా బాలునాయక్

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

బాలునాయక్

మార్కాపురం 6వ అదనపు జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఎపిపి)గా రత్నావత్ బాలు నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ హరీష్ కుమార్ గుప్త నుంచి రత్నావక్ బాలునాయక్‌కు మంగళవారం ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా రత్నావక్ బాలు నాయక్ మాట్లాడుతూ ప్రజలకు, కక్షిదారులకు నిరంతరం అందుబాటులో ఉంటూ న్యాయపరమైన అంశాలపై ఎప్పటికప్పుడు తగిన సలహాలు, సూచనలు అందజేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి, వైసిపి నియోజక వర్గ నాయకుడు కుందూరు కృష్ణ మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా బాలు నాయక్ ధన్యవాదాలు తెలిపారు.

లోకోస్ యాప్‌పై శిక్షణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల పరిధిలోని 39 గ్రామ సంఘాల అసిస్టెంట్లకు లోకోస్ యాప్‌పై మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ క్రాంతి పథకం ఏపిఎం మూల వెంకిరెడ్డి మాట్లాడుతూ ఇక నుంచి దేశ వ్యాప్తంగా ఒకే యాప్‌లో మహిళ సంఘాల సభ్యుల లావాదేవీలు, వివరాలు చూసుకోవడానికి లోకోస్ యాప్ ఉపయోగపడుతుందన్నారు. ప్రతి విఒఎ సంఘ సభ్యుల వివరాలు, సంఘం వివరాలు పారదర్శకంగా, పక్కాగా నమోదు చేయాలన్నారు. ఈ యాప్ జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ ఆధ్వర్యంలో పని చేస్తుందన్నారు. ఇంతకు ముందు ఒక్కోయా ఒక్కో యాప్‌లో డేటా ఎంటర్ చేసేవాళ్లని చెప్పారు. ఇక నుంచి అందరూ ఒకేయాప్‌లో ఎంటర్ చేయాలని సూచించారు. పొదుపు సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక రుణాలపై పారదర్శకంగా ఉండే విధంగా లోకోస్ యాప్ అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్‌గా భూసయ్య, నాగేశ్వరరావు, సిసిలు నాగయ్య, ఇబ్రహీం, జ్యోతి, అకౌంటెంట్ మాధవి, విఒఎలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు అంది పుచ్చుకోవాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకొని స్కిల్ హబ్‌లో నైపుణ్యం పెంచుకొని ఉపాధి అవకాశాలు అంది పుచ్చుకోవాలని ఎపిఎస్ఎస్‌డిసి పరిశీలకుడు భరద్వాజ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యర్రగొండపాలెంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఎపిఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో స్కిల్ హబ్‌ను ఏర్పాటు చేశారు. ఈ స్కిల్ హబ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 30 మందికి, సోలార్ ప్యానల్ టెక్నీషియన్ 30 మంది కలిపి మొత్తం 60 మందికి శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ తరగతులను భరద్వాజ్ మంగళవారం పరిశీలించారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి లోకనాథం మాట్లాడుతూ శిక్షణ చక్కగా జరుగుతుందన్నారు. శిక్షణ చక్కగా జరుగుటకు సహకరించిన ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ నాయుడును అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ నాయుడు, ఇంగ్లీష్ అధ్యాపకుడు పి.ప్రదీప్, స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ రమేష్, ట్రైనర్ ,అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు మార్కాపురంలో రైతు సదస్సు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మార్కాపురంలోని ఎన్‌జిఒ హోంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం రైతు సదస్సు నిర్వహించనున్నట్లు ఎపి రైతు సంఘం యర్రగొండపాలెం ఏరియా కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.కష్ణయ్య, జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి పాల్గొంటారని తెలిపారు. రైతులంతా పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ మండలం మూలగుంటపాడులోని శ్రీవివేకానంద హైస్కూల్‌లో 29వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఇఒ శ్రీమన్నారాయణ, సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎ.రమణారెడ్డి, విశ్రాంత ప్రధానో పాధ్యాయుడు కోటపాటి నారాయణ, రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను విలువలతో కూడిన విద్య అందిస్తున్న పాఠశాలల్లో చేర్పించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాల్యాద్రి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను నిత్యం గమనించాలన్నారు. పాఠశాలకు సక్రమంగా వచ్చేలా కృషి చేయాలన్నారు. సిఐ రంగనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు

విద్యార్థినిని సత్కరిస్తున్న దృశ్యం

తేవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ముఖ్యఅతిథులను పాఠశాల కరస్పాండెంట్ కె. మాల్యాద్రి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సిఐటియు మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పిసిపల్లి

సిఐటియు మండల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షు లుగా ఎన్.రత్నకుమారి, ప్రధాన కార్యదర్శిగా కె.విజయ కుమారి, కోశాధికారిగా ఎన్.బుజ్జి, సభ్యులుగా సైకం సపలు, గడ్డం ఈశ్వరమ్మ, టి.నాగరాజ్యం, ఎ.చిన్నయ్య, కె.ఆదిలక్ష్మి, శీలం సుబ్బులు, అద్దంకి చిన్నమ్మ, పారా రమేష్, వీరపనేని శ్రీరాములు, మీనిగ

రత్నకుమారి

విజయకుమారి

ఎస్.బుజ్జి

మధుసూదన్‌రావు, కె.బడేసాహెబ్, గుంటగాని స్టీఫెన్, ఎం.దశరధరామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

విద్యార్థులు పీజీ విద్యను అభ్యసించాలి

ప్రకాశం యూనివర్సిటీ డీన్ వెంకటేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విద్యార్థులు తమ భవిష్యత్తుకు ఉపయోగపడేలా పీజీ విద్యను అభ్యసించాలని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ డి.వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శ్రీ హర్షిణి డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా యూనివర్సిటీ డీన్ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికి తీసేవిధంగా కోర్సులను కొత్త విశ్వవిద్యాలయం ప్రణాళికను తయారు చేస్తుందన్నారు.కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎం. జ్ఞానేశ్వరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు డిగ్రీ తరువాత వారి భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశాలు ఉన్న వివిధ విశ్వ విద్యాలయాలపై వివరించారు. అనంతరం డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్

విద్యార్థినికి జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

పరీక్షా ఫలితాలలో యూనివర్సిటీ ర్యాంకులను సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు బహూకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ గోరంట్ల కవిత, కళాశాల ప్రిన్సిపల్స్ ఆంజనేయులు, పి.శ్రీని వాసులరెడ్డి, శివరాం, అధ్యాపకులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కనిగిరి

క్రీడలు ఐక్యతకు దోహదపడతాయని బిటిఎ జిల్లా అధ్యక్షుడు దద్దాల శ్రీనివాసులు తెలిపారు. దద్దాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమంతునిపాడు జడ్‌పిటిసి డాక్టర్ దద్దాల నారాయణ సహకారంతో కనిగిరి పట్టణంలోని గార్లపేటరోడ్డులో మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక వికాసం పెపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ దద్దాల రాములు, హాజీపురం మాజీ సర్పంచి గొబ్బిళ్ల శ్రీనివాసులు, చలువాది నారాయణ,డబ్బుకొట్టు ప్రసాదు, ఒంటేరు పెద్దన్న, కిట్టి, అశోక్, శంకర్,చిన్ని పాల్గొన్నారు.

ఇకెవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రభుత్వ పింఛనుదారులు ఈ నెల 10లోపు ఇకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని విశ్రాంత ఉద్యోగ సంఘం యర్రగొండపాలెం తాలూకా యూనిట్ అధ్యక్షుడు బాదరయ్య మంగళవారం తెలిపారు. యర్రగొండపాలెం ట్రెజరీ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాలకు చెందిన 400 మంది ఇంకా ఇకెవైసి చేయించుకోలేదన్నారు. వారంతా త్వరగా ఇకెవైసి నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు.

4న అంకమ్మతల్లి తిరునాళ్ల

ప్రజాశక్తి-పొన్నలూరు

మండల పరిధిలోని భోగనంపాడు గ్రామంలో ఈనెల 4న శ్రీ అంకమ్మ తల్లి తిరునాళ్ల నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు, కొండపి ఎఎంసి మాజీ చైర్మన్ అనుమోలు సాంబశివరావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని తిరునాళ్లను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

భాస్కర్‌రెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండల పరిధిలోని చిన్న దోర్నాల గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు గుండారెడ్డి భాస్కర్‌రెడ్డి (45) ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మంగళవారం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భాస్కర్‌రెడ్డి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మార్కాపురం మాజీ జడ్‌పిటిసి కందుల రామిరెడ్డి తదితరులు భాస్కర్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. భాస్కర్‌రెడ్డి నివాళులర్పించిన వారిలో టిడిపి నాయకులు భట్టు సుధాకర్‌రెడ్డి, షేక్ మాబు, సుబ్బరత్నం, సుబ్బారెడ్డి, శేషాద్రి, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్య నిలయంగా హెల్త్ సబ్ సెంటర్

ప్రజాశక్తి-పంగులూరు

వైద్యాన్ని గ్రామీణ ప్రాంతంలో ప్రజల ముంగిటకు తీసుకొచ్చి, వారికి కావలసిన అన్ని రకాల వైద్య సేవలను హెల్త్ సబ్ సెంటర్లు అందిస్తున్నాయి. చిన్నపిల్లలు మొదలుకొని, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, అందరికీ అవసరమైన వైద్య సేవలు అందిస్తూ, ప్రజల మన్ననలను పొందుతున్నారు బూదవాడ గ్రామంలోని హెల్త్ సబ్ సెంటర్ సిబ్బంది. మంగళవారం సబ్‌సెంటర్‌ను "ప్రజాశక్తి" పరిశీలించి, అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గురించి తెలుసుకోవడం జరిగింది. గ్రామంలోని హెల్త్ సబ్ సెంటర్ పరిధిలో ప్రస్తుతం 12 మంది బాలింతలు, 26 మంది గర్భిణులు, ఐదు సంవత్సరాలలోపు పిల్లలు 180 మంది, కిషోర్ బాలికలు 172 మంది ఉన్నట్లు సచివాలయ ఏఎన్ఎం కట్టా జ్యోతి తెలిపింది. సున్నా నించి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు, ప్రస్తుతం వ్యాక్సిన్ వేస్తున్నామని, ఈ వ్యాక్సిన్ ద్వారా పసిపిల్లలకు సంక్రమించే అనేక రకాల వ్యాధులు దూరం అవుతాయని ఆమె తెలిపింది. స్కూల్ పిల్లలకు ఐరన్ మాత్రలు అందిస్తూ, హెచ్‌బి టెస్టులు చేస్తున్నట్లు తెలిపింది. కంటి వెలుగు పథకం ద్వారా, చిన్న పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహిస్తూ అందుకు అవసరమైన సూచనలు సలహాలు చేయడం జరుగుతుందని, నెలకు రెండుసార్లు 104 వాహనం తమ గ్రామానికి వస్తుందని, షుగరు, బిపి మొదలైన వ్యాధిగ్రస్తులకు దగ్గరుండి వారిని పరీక్షించి మందులు ఇప్పించటం జరుగుతుందని చెప్పారు. 104 వాహనం ప్రతి నెల 2వ శుక్రవారం, నాలుగో శనివారం వస్తుందని జ్యోతి తెలిపారు. సిహెచ్ఓ ఎండ్లూరి స్వప్నలత మాట్లాడుతూ, సబ్ సెంటర్ పరిధిలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూనే ఉన్నామని, వచ్చే సీజనల్ వ్యాధులను గుర్తించి, అందుకు తగ్గ వైద్య సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. సబ్ సెంటర్లో 67 రకాల మందులు ఉన్నాయని, 14 రకాల డయాగ్నొస్టిక్స్ అందుబాటులో ఉన్నాయని స్వప్నలకు చెప్పారు. సిహెచ్ఓ ఎండ్లూరి స్వప్నలత ఏఎన్ఎం కట్టజ్యోతితో పాటు ఆశలు కురగంటి అన్నపూర్ణ, వల్లేరు రమాదేవి, పూర్ణగంటి దీప పనిచేస్తున్నారు.

పాపకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

బూదవాడ మహిళా మండలి భవనంలో కొనసాగుతున్న హెల్త్ సబ్ సెంటర్

ఆందోళన కలిగిస్తున్న సబ్ సెంటర్ భవనం

ప్రజలకు అవసరమయ్యే వివిధ రకాల వైద్య సేవలను వైద్య సిబ్బంది అందిస్తున్నా సబ్ సెంటర్ భవనం మాత్రం సిబ్బందికి ఆందోళన కలిగిస్తుంది. ప్రస్తుతం బూదవాడ హెల్త్ సబ్ సెంటర్ స్థానికంగా ఉన్న మహిళా మండలి భవనంలో కొనసాగుతుంది. కొత్త హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణం కొనసాగుతూ ఉంది. అయితే ప్రస్తుతం ఉన్న మహిళా మండలి భవనం లోపల గది పెచ్చులు ఊడిపోతుంది. ఎప్పుడు పెచ్చులు పైన పడతాయోనని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. వర్షం కురిస్తే నీళ్లు అక్కడక్కడ కింద దిగుతాయని సిబ్బంది తెలిపారు. ఈ భవనానికి విద్యుత్ సౌకర్యం కల్పించకపోవడంతో, కనీసం ఒక ఫ్యాన్ కూడా ఏర్పాటు చేసుకునే అవకాశం లేకుండా పోయింది. దీంతో సిబ్బంది చమటలు పోస్తున్న అక్కడే కూర్చొని పనిచేయాల్సిన వస్తుంది. ఆరుగురు సిబ్బంది అక్కడ ఉండి, నిత్యం ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నా, సౌకర్యాలు సక్రమంగా లేవు. అధికారులు, నాయకులు స్పందించి తక్షణమే కొత్త హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణాన్ని త్వరగతిన పూర్తిచేసి, హెల్త్ సబ్ సెంటర్ ను అక్కడకు మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వెల్లటూరు ఛానల్‌కు కోత.. దెబ్బతింటున్న సీసీ రోడ్డు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

కాలువ కోతకు గురై రహదారి దెబ్బతింటున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రం భట్టిప్రోలు పాత ఎంఆర్‌ఓ కార్యాలయం వద్ద వెల్లటూరు ఛానల్ చప్టా సమీపంలో కోతకు గురయింది. కాలువ కట్టపై ఉన్న సీసీ రహదారి వరకు కట్ట కరిగిపోయి రోడ్డు కూడా విరిగిపోయే ప్రమాదం పొంచిఉంది. ఈ రహదారి బాలశౌరి కాలనీ నుంచి పంటపొలాలకు మరియు నూతన జగనన్న కాలనీ వరకు ప్రజలు, రైతులు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ముఖ్యంగా వందలాది ఎకరాల నుంచి పంట ఉత్పత్తులు రహదారి మార్గం ద్వారానే తరలించాల్సి ఉంది. రోడ్డు కోతకు గురైన ప్రాంతంలో విరిగిపడిపోతే రైతులు, ఆయా కాలనీల వాసులు తీవ్ర ఇబ్బందులు పడక తప్పదని, అలాంటి ప్రమాదం సంభవించక ముందే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని. ప్రస్తుతం వేసవి కావటంతో సాగు నీరు కూడా లేకపోవటం వలన ఖరీఫ్ ప్రారంభమయ్యేనాటికి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

కోతకు గురవుతున్న వెల్లటూరు ఛానల్

గ్రామాల్లో ఇంటి వద్దకే ప్రభుత్వ వైద్య సేవలు

ప్రజాశక్తి-బాపట్ల

గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు ఇంటి వద్దనే అందించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని వైద్యాధికారులు అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె విజయమ్మ వైద్య అధికారులను కోరారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జరిగిన ఫామిలీ డాక్టర్ విధానం మ్యాపింగ్ తదితర అంశాలపై వైద్యాధికారులు ఆరోగ్య సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో కొత్తగా ఏర్పడిన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు ఫ్యామిలీ డాక్టర్ విధానంపై అవగాహన కల్పించారు. వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయమ్మ సమీక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ టి వెంకటేశ్వర్లు, వ్యాధి నిరోధక టీకాల అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్లు, వైద్యాధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు, నేత్ర వైద్య అధికారులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలును పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి విజయమ్మ

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రేపు ఎస్ఎఫ్ఐ మోడల్ పాలిసెట్

ప్రజాశక్తి-కొల్లూరు

పాలిటెక్నిక్ చదవాలనుకుంటున్న విద్యార్థుల కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కన్వీనర్‌గా మోడల్ పాలిసెట్ పరీక్షను అన్ని మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్షుడు పి మనోజ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కొల్లూరులో పోస్టర్‌ను ఆవిష్కరించారు. కొల్లూరు ప్రాంతంలో పాలిసెట్ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నిర్వహించే మాదిరి పరీక్షల్లో పాల్గొని నైపుణ్యం పెంచుకోవాలని కోరారు. ఈ పరీక్ష రాయడం ద్వారా మే 10వ తేదీన ప్రభుత్వం నిర్వహిస్తున్న పాలిసెట్ పరీక్షను అర్థం చేసుకుని రాసేందుకు వీలుగా ఉంటుందని అన్నారు. నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత మోడల్ పేపర్‌ను తయారు చేయించి విద్యార్థుల దగ్గరకు తీసుకొస్తున్నామని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని వారు కోరారు.

రేపల్లె: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన జరగనున్న మోడల్ పాలిసెట్ పరీక్షను అన్ని మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ రేపల్లె పట్టణ కార్యదర్శి ఎం సూర్య ప్రకాష్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా రేపల్లెలో పాలిసెట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రేపల్లె ప్రాంతంలో పాలిసెట్ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నిర్వహించే మోడల్ పరీక్షల్లో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ పరీక్ష కొల్లూరులోని వాసవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, శ్రీ చైతన్య విద్యా విహార్ హైస్కూల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోదలచిన వారు 30 రూపాయలు చెల్లించి ఆ పరీక్ష కేంద్రాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 75692 70728, 6300383130 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. పోస్టర్ ఆవిష్కరణలో రేపల్లె మండల కార్యదర్శి ఎం సూర్య ప్రకాష్‌రావు, నవీన్ పాల్గొన్నారు.

వివోఏలకు లోకోస్ యాప్‌పై శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-మేదరమెట్ల

మండల వైఎస్ఆర్ క్రాంతిపథం, డిఆర్‌డిఏలో గ్రామ సంఘాలకు శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా కోఆర్డినేటర్ కాకి రవికుమార్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో స్వయం సహాయక సంఘాలు ఉన్న సభ్యుల యొక్క సమాచారంతోపాటు సెల్ నెంబర్, ఆధార్ కార్డ్, మరియు బ్యాంక్ అకౌంట్ నెంబర్లన్నీ డేటా ప్యూరిఫికేషన్ కోసం జాతీయ స్థాయిలో ఎన్ఆర్ఎల్ లోకల్ యాప్‌పై కొరిశపాడు మండల సమాఖ్యలో నాలుగు రోజుల శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా మూడు రోజులు శిక్షణతో పాటు ఒకరోజు ఫీల్డ్ విజిట్‌కు వెళ్లి డేటా పరిశీలన చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సి భాస్కర్, ఏపీఎం బి అనురాధ, సీసీలు సాంబయ్య, మస్తాన్, చంద్ర, సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

అద్దంకి: పట్టణంలోని ఎన్ఎస్‌పి కార్యాలయంలోని వైఎస్ఆర్ వెలుగు కార్యాలయంలో విఓఏలకు లోకోస్ యాప్‌పై 4 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించి యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసి కె రవికుమార్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఒకే యాప్ ఇచ్చిందని తెలిపారు. ఆ ఆ యాప్ ద్వారా వి ఓఏలు, ఎస్‌హెచ్‌జి సభ్యుల సమాచారంలో ఎటువంటి తప్పు లేకుండా డేటా ఎంట్రీ ఆపరేట్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ యాప్‌పై ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించి నేర్చుకోవాలని సూచించారు. ఎల్‌సి కె భాస్కర్, సురేష్‌కు డమ్మీ యాప్ ద్వారా డేటా ఎంట్రీ ఎలా చేయాలో తెలియ జేశారు.

విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను నిరసిస్తూ..

రాస్తారోకోను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-రేపల్లె

విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ స్టీల్ పరిరక్షణ కమిటీ పిలుపు మేరకు రేపు రేపల్లెలో జరిగే రాస్తారోకోలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలో సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీలు ఉమ్మడి సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ మణిలాల్, ఏఐటియూసి రాష్ట్ర నాయకులు పి నాగాంజనేయులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నో త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ 800 రోజులుగా విశాఖ స్టీల్ పరిరక్షణ కమిటీగా కార్మికులు పోరాటం నిర్వహిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 3వ తేదీ బుధవారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రాస్తారోకోలో రేపల్లె పరిధిలో కార్మిక సంఘాలు, బిజెపి మినహా అని రాజకీయ పార్టీలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటియూసి, సీఐటీయూ, సీపీఐ (ఎంఎల్), సీపీఎం, సీపీఐ నాయకులు జి బాలాజీ, ఎం ఈశ్వరరావు, కె ఆశీర్వాదం, ఎస్ శివశంకర్, కె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపల్లెలో మాట్లాడుతున్న సిఐటియు, ఏఐటియుసి నాయకులు

కొల్లూరు: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రాస్తారోకోలను జయప్రదం చేయాలని సిపిఎం కొల్లూరు మండల సభ్యుడు బొనిగల సుబ్బారావు కోరారు. మంగళవారం కొల్లూరులోని ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. ఈ ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ 32 మంది బలిదానంతో వచ్చిందని వేల ఎకరాలు తమ పొలాలను ఇచ్చి ప్లాంటును నిర్మించుకోవడానికి దోహదపడ్డారని ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని బిజెపి ఇతర రాజకీయ పార్టీలన్నీ కలిసి రావాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సొంత గనులను కేటాయించకపోయినా ప్లాంట్ నేటికీ లాభాల బాటలోనే నడుస్తోందని అన్నారు. ప్లాంట్‌ను ప్రైవేట్ వాళ్లకు, పోస్కో కంపెనీకి అప్పనంగా అప్పజెప్పాలని మోడీ ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు.

కొల్లూరులో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

అకాల వర్షానికి నష్టపోయిన

రైతులను ఆదుకోవాలి: గొట్టిపాటి

ప్రజాశక్తి-పంగులూరు

అకాల వర్షాలకు పంట దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులను, ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అద్దంకి శాసనసభ్యుడు గొట్టిపాటి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంగులూరు మండలం, కొండమంజులూరు గ్రామంలో అకాల వర్షాలతో తడిసిన మొక్కజొన్న పంటను మంగళవారం రైతులతో కలిసి.. పరిశీలించి వారితో మాట్లాడారు. గత ఏడాది తామర పురుగుతో మిర్చి పంట పాడైందని, ఈ సారి మొక్కజొన్న పంటను వర్షాలు దెబ్బతీశాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తుత్తి బటన్లు నొక్కటం తప్ప, రైతుల కష్టాలు వినే పరిస్థితి లేదని, ఈ ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతుల కష్టం వరుణుడి పాలవుతుందని, రైతులు దిక్కుతోచని స్థితిలో ఉంటే జగన్‌రెడ్డి ఇంటింటికీ భరోసా అంటూ స్టిక్కర్లు అంటించుకోవడంలో నిమగ్నమై ఉన్నారని దుయ్యబట్టారు. మీ భరోసా రైతులకు ఏదని ప్రశ్నించారు. మొక్కజొన్న రాశులకు, మిరప కల్లాలకు స్టిక్కర్లు అంటించాలని, అప్పుడు రైతాంగం ఆవేదన, ఆక్రోషం ఏ స్థాయిలో ఉందో తెలుస్తుందని పేర్కొన్నారు. అకాల వర్షం మొక్కజొన్న పంటను నట్టేట ముంచిందని, పంటకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. పంట చేతికి వచ్చే సమయానికి ధర తగ్గిందని, ఇప్పుడు వర్షానికి పంట తడిసి తక్కువ ధరకు అడుగుతున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని కొద్దో, గొప్పో దిగుబడి వస్తే వ్యాపారులు, దళారులు కుమ్మక్కై ధరలు తగ్గించారని, తక్షణమే ప్రభుత్వం రంగంలోకి వచ్చి గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని రవికుమార్ కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం రంగంలో దిగి, రైతుల పంటను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించాలని, లేకుంటే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావూరి రమేష్‌బాబు, బాపట్ల పార్లమెంటు తెలుగు రైతు ఉపాధ్యక్షులు కరి వెంకట సుబ్బారావు, చింతల సహదేవుడు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న గొట్టిపాటి

జాయింట్ డైరెక్టర్‌తో మాట్లాడిన గొట్టిపాటి

అకాల వర్షాలతో మొక్కజొన్న పంట నష్టపోయి రైతాంగం ఆందోళన చెందుతుంటే.. ధైర్యం చెప్పాల్సిన అధికార యంత్రాంగం ఎవరూ పంట పరిశీలించడానికి రాకపోవడం బాధ్యతారాహిత్యం కాదా అని అద్దంకి శాసనసభ్యుడు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్‌తో చరవాణిలో మాట్లాడారు. పంట పరిశీలించకుండా నష్టం ఎలా అంచనా వేస్తారని అడిగారు. క్షేత్రస్థాయిలో పర్యటించి.. పంట నష్ట గణనను చేపట్టి, పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.

'పత్తి'కి జీవం పోసిన వర్షం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వేసవిలో 1,500 ఎకరాల్లో బోర్లపై ఆధారపడి రైతులు పత్తి పంటను సాగు చేశారు. బోర్లలో నీటి మట్టం తగ్గిపోయి పత్తి పైరు బెట్టకు వస్తున్నాయి. ఈ తరుణంలో మంగళవారం తెల్లవారుజామున వర్షం కురిసింది. ఈ వర్షం పత్తి పంటకు జీవం పోసినట్లయింది. వర్షం కురవకపోతే పత్తి పంటలను వదిలేయాల్సి వచ్చేదని రైతులు తెలిపారు. అకాల వర్షం కురిసి కొంతమేరకు పత్తి పంటలకు జీవం పోసిందని తెలిపారు. బొప్పాయి, అరటి పంటలకు కూడా ఈ వర్షం జీవం పోసినట్లేనని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పెద్దదోర్నాలలో చిరు జల్లులు

పెద్దదోర్నాల: పెద్దదోర్నాలతో పాటు పరిసర గ్రామాల్లో మంగళవారం తేలికపాటి వర్షం కురిసింది. దీంతో వాతావరణం చల్లబడింది. వర్షం కారణంగా ఎండ వేడిమి తగ్గి కొంత మేరకు ఉపశమనం కలుగుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పొలాల్లో ఆరబెట్టిన మిర్చి పంట అకాల వర్షానికి తడిసిందని కొందరు రైతులు వాపోయారు. ఈ వర్షం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అవార్డు గ్రహీత హజరత్తయ్యకు సన్మానం

ప్రజాశక్తి -శింగరాయకొండ

కవి, పాకల జిల్లా పరిషత్ స్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న పిల్లి హజరత్తయ్య ఇటీవల మహా కవి గుర్రంజాషువా పురస్కారం-2023 (సాహిత్య భూషణ్) అవార్డును అందుకున్నారు. అందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే, యుటిఎఫ్ వ్యవస్థాపకులు దాచూరి రామిరెడ్డి వర్ధంతి సందర్భంగా హజరత్తయ్యను శింగరాయకొండ అప్డేట్స్ సభ్యులు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా అప్డేట్స్ సభ్యులు మాట్లాడుతూ హజరత్తయ్య వ్యాయామ ఉపాధ్యాయుడై విద్యార్థులను ఆటలలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. సాహితీ రంగంలో అనేక రచనలు, 500 లకు పైగా కవితలు, 50కి పైగా వ్యాసాలు సన్మానాలు, పురస్కారాలు అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశీ, భరత్ అడుసుమల్లి, హరి చెన్నం శెట్టి, అప్డేట్స్ సభ్యులు పాల్గొన్నారు.

హజరత్తయ్యను సన్మానిస్తున్న దృశ్యం

దాచూరి రామిరెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి-శింగరాయకొండ

యుటిఎఫ్ వ్యవస్థాపకులు, మాజీ శాసనమండలి సభ్యులు దాచూరి రామిరెడ్డి వర్ధంతి సందర్భంగా శింగరాయకొండ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఘనంగా నివాళులర్పించారు. శింగరాయకొండలోని దాచూరి రామిరెడ్డి, అనసూర్యమ్మ ప్రజాసంఘాల కార్యాలయంలో సభ నిర్వహించారు. రామిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి.. నివాళులర్పించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు జంపని కేశవరాజు, కొల్లూరు వెంకయ్య, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు కోటపాటి నారాయణ, రేణు మాల అక్కయ్య, మందలపు సురేష్, ఎస్‌విసి ఉమా, వి.ఆనంద్‌కుమార్, ఎస్. సునీల్‌కుమార్‌రెడ్డి, ఉలవపాడు యుటిఎఫ్ మండల అధ్యక్షులు గోపి నాగేంద్రం పాల్గొన్నారు.

బాపట్ల: దాచూరి రామిరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందని యుటిఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు జె.వినయ్‌కుమార్ అన్నారు. మంగళవారం దాచూరి రామిరెడ్డి వర్ధంతి సందర్భంగా జిల్లా యూటీఎఫ్ కార్యాలయంలో దాచూరి చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వినయ్‌కుమార్ మాట్లాడుతూ దాచూరి ఆశయాలకు అనుగుణంగా అందరూ నడుచుకోవాలన్నారు. ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు మాట్లాడుతూ దాచూరి ఉద్యమ నేపథ్యాన్ని, సంఘ నిర్మాణ ఆశయాలకు, కట్టుబడి నడిచిన విధానాన్ని, సంఘాన్ని అంచెలంచెలుగా మిత్రులతో కలిసి తీర్చిదిద్దిన తీరును వివరించారు. అనంతరం బాపట్ల జిల్లా బల్లికురవ మండల విద్యాశాఖ అధికారి అవినీతి అక్రమాలను నిరసిస్తూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోశాధికారి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కార్యదర్శులు శాంతారావు, ఎంవిబి సుబ్రహ్మణ్యం, జానీ భాష, సురేష్, రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిలర్ బాపయ్య, మండల, పట్టణ శాఖల బాధ్యులు పాల్గొన్నారు.

శింగరాయకొండలో దాచూరికి నివాళులర్పిస్తున్న నాయకులు


బాపట్లలో దాచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

'భూ ఆక్రమణ'తో ఎమ్మెల్యేకు సంబంధం లేదు

ఎంపిపి, జడ్పీటీసీ

ప్రజాశక్తి-పొదిలి

కొనకనమిట్ల మండలం కాట్రగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని వెంగళపల్లి గ్రామ ఇలాకాలో పశువుల బీడు ఆక్రమణ విషయంలో మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని కొనకనమిట్ల ఎంపిపి మోరుబోయిన మురళీకృష్ణ, జడ్‌పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, వైసిపి కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి తెలిపారు. పొదిలిలోని సిసికెఆర్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. వెంగళపల్లి గ్రామ సర్వేనెంబర్ 199, 200, 202లో సుమారు 55 ఎకరాల భూములు తమ పూర్వీకుల హయాం నుంచి వంశపారంపర్యంగా ఉన్నాయని తెలిపారు. ఆ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తుల పేరుతో పశువుల బీడుగా భావిస్తున్న భూమిని టిడిపి ప్రభుత్వ హయాంలో 2014లో అప్పటి అధికారులు కొందరు ఆన్‌లైన్ చేశారన్నారు. ఈ విషయమై గతంలో తాము తహశీల్దారు కార్యాలయం వద్ద గ్రామస్తులతో కలిసి ధర్నా నిర్వహించినట్లు ఈ సందర్భంగా గుర్తుచేశారు. అనంతరం ఆక్రమణ దారులుగా భావిస్తున్న హక్కుదారులు, పరుశుల బీడు అని చెబుతున్న గ్రామస్తులు కోర్టును ఆశ్రయించారన్నారు. ఆ భూమి ఆక్రమణ దారులదా లేదా వారసత్వం దారులదన్న విషయంలో కోర్టు తేల్చాల్సి ఉందన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యేకు, ఆయన అనుచరులకు సంబంధం ఉందని కొందరు నాయకులు ఆరోపణలు చేయడం సమంజసంగా లేదన్నారు. వైసిపి మండల కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి మాట్లాడుతూ తమ నాయకులపై తమ పార్టీలోనే కొందరు చేసిన ఆరోపణలు రుజువు చేస్తే తాము దేనికైనా సిద్ధమన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు, సహకార సంఘం డైరెక్టర్ కామసాని వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడిన బల్లికురవ ఎంఇఒపై

శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

కలెక్టర్‌కు ఎమ్మెల్సీ లక్ష్మణరావు వినతి

ప్రజాశక్తి-బాపట్ల

బల్లికురవ మండల విద్యాశాఖాధికారి బండ్ల వీరరాఘవయ్య అవినీతి అక్రమాలపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు కలిసి యుటిఎఫ్ బాపట్ల జిల్లా శాఖ నాయకులు కలెక్టర్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో విద్యాశాఖాధికారిగా గత ఆరేళ్లగా కొనసాగుతూ అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఉపాధ్యాయ సమస్యలను సకాలంలో పరిష్కరించడం లేదని, కార్యాలయంలో అందుబాటులో ఉండరని చెప్పారు. మండలంలో ఉపాధ్యాయులతో అనుచితంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఉపాధ్యాయుల జీతభత్యాలకు డి.డి.ఓ. ఖాతా నుండి రూ.పది లక్షలు డ్రా చేసి దుర్వినియోగానికి పాల్పడుతూ.. విరమణ పొందిన ఉపాధ్యాయుల నుండి రూ.పదివేలు లంచం వసూలు చేస్తున్నట్లు యూటిఎఫ్ నాయకులు ఆరోపించారు. ఉపాధ్యాయ శిక్షణకు సంబంధించిన గౌరవ వేతనం రూ.20 వేలు ఉపాధ్యాయులకు చెల్లించకుండా ఆయన మింగేశారన్నారు. తుఫానుల పేరిట సుమారు రూ.2 లక్షలు ఉపాధ్యాయుల వద్ద నుండి వసూలు చేసి.. స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఉపాధ్యాయుల అక్రమ డిప్యుటేషన్లు, 2019లో నవోదయ ప్రవేశ దరఖాస్తులు పైఅధికారులకు పంపడంలో నిర్లక్ష్యం కారణంగా యస్‌సి, బిసి విద్యార్థులు నష్టపోవడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన మెడికల్ రీఎంబర్స్‌మెంట్, సప్లిమెంటరీ బిల్లులు చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేస్తున్నారన్నారు. అవినీతి అక్రమాలకు నిదర్శనంగా నిలిచిన బల్లికురవ ఎంఈఓపై విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని యూటిఎఫ్ నాయకులు జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ బాపట్ల జిల్లా శాఖ అధ్యక్షులు జడ వినయ్‌కుమార్, సహాధ్యక్షులు హరిప్రియ, కోశాధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు జి.శాంతారావు, జానీబాషా, ఎం.సుబ్రహ్మణ్యం, సురేష్, పి.రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిహెచ్.బాపయ్య, బల్లికురవ మండల యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు